# గ్రీస్ ప్రధానితో ప్రధాన మంత్రి భేటీ

25 ఆగష్టు 2023

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 ఆగస్టు 25న ఏథెన్స్ లో గ్రీస్ ప్రధాని గౌరవనీయులు శ్రీ క్లైరియాకోస్ మిత్సోటాకిస్ తో భేటీ అయ్యారు.

2. ఇరువురు నేతలు ముఖాముఖి, ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో చర్చలు జరిపారు. గ్రీస్ లో అడవుల్లో చెలరేగిన అగ్నిప్రమాదాల్లో ప్రాణ, ఆస్తినష్టం సంభవించినందుకు ప్రధాని సంతాపం వ్యక్తం చేశారు.

3. చంద్రయాన్ మిషన్ విజయవంతం కావడంపై ప్రధాని మిత్సోటాకిస్ ప్రధానిని అభినందించారు, ఇది మానవాళికి విజయమని పేర్కొన్నారు..

4. ద్వైపాక్షిక భాగస్వామ్యంలో వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, డిజిటల్ చెల్లింపులు, షిప్పింగ్, ఫార్మా, వ్యవసాయం, వలసలు, మొబిలిటీ, పర్యాటకం, నైపుణ్యాభివృద్ధి, సంస్కృతి, విద్య, ప్రజల మధ్య సంబంధాలు తదితర అంశాలపై చర్చించారు. ఈయూ, ఇండో-పసిఫిక్, మధ్యధరా ప్రాంతము సహా ప్రాంతీయ, బహుపాక్షిక అంశాలపై వారు చర్చించారు.

5. ఇరు పక్షాలు తమ బంధాన్ని 'వ్యూహాత్మక భాగస్వామ్యానికి' పెంచడానికి అంగీకరించాయి.

**ఏథెన్స్**

**25 ఆగష్టు 2023**